రష్యాలో నా పర్యటనానుభవాలు

భారతదేశంలోని వివిధ భాషలలో వెలువడుతున్న సోవియట్ భూమికి చందా దార్లను అధికంగా చేర్చిన అనేక మందికి మాస్కోలోని నొవాస్తియా ప్రెస్ యేజన్సీ ఆహ్వానాలు పంపించింది. ఆ ఆహ్వానాలను పురస్కరించుకొని వివిధ ప్రాంతాలనుంచి వచ్చినిమిది మందిమి న్యూ ఢిల్లీలోని సోవియట్ భూమి కార్యాలయానికి చేరుకున్నాం. అఫ్ఘనిస్థాన్ మీదుగా మేము తాష్కెంద్ చేరుకోవాలి.

అక్టోబరు 11 వ తేదీ మధ్యాహ్నం పాలం విమానాశ్రయం నుంచి కాబూలుకు బయలు దేరాం. విమానం హిమాలయాల మీదుగా ప్రయాణం చేస్తున్నప్పుడు కనుపించిన ప్రకృతి దృశ్యాలు చాల మనోహరమైనవి. మరపు రానివి. అంతయెత్తు అయిన శిఖరాలమీదుగా విమానం ఎగురుతూవుంది. క్రింది లోయలూ, పాతాళానికి చొచ్చుకుపోయినట్లున్న అగాధాలూ అక్కడక్కడా సానువుల్లోకి విసరివేసినట్లున్న చిన్నచిన్న ఇళ్లూ, ఉన్ని కొలాదులో రాసులు రాసులుగా పోగుచేసిన తెల్లనిఉన్నులా పర్వత శిఖరాలమీద మెరుస్తున్న మంచు కుప్పలు చూచితీరవలసిందే. పైన విమానం యెగురుతూ వుంటే దాన్నిక్రింద గుంపులు గుంపులుగా పొంగి పొరలుతున్న తెరటాల్లా తెల్లని మబ్బులు చూస్తుంటే భూమికి ఆకాశానికి మధ్య మరో సముద్రముందా అనిపించింది. సూర్యకిరణాలు పడి మబ్బుగుమలు వింత వింత రంగులతో చిత్ర విచిత్రంగా మెరుస్తుండేవి. ఆ మబ్బులను చూస్తుంటే నాకు పర్కను దేరాలో పైన స్వింగ్ మీద పనిచేస్తున్న వాళ్లు ప్రమాదవశాత్తు కిందపడితే దెబ్బతగులకుండా ఉండడానికి వస్త్రే వల ఞ్ఞాపకం వచ్చింది.

మేము కాబూలు చేరేసరికి సాయంత్రం నాలుగయింది. ఢిల్లీకంటె యిక్కడ చలి అధికమనిపించింది. 'క్లూబ్‌మత్‌బాల్' అను హోటలలో మాకు బసయేర్పాటుచేశారు. ఆ రాత్రి మేము అక్కడే గడపాలి. అందువల్ల ప్రొద్దు కూకిన తరువాత అయిదారుగురం కలిసి పట్టణం చూడడానికి బయలుదేరాం.

వీధిలో షాపులు మొదలయినవి ఇక్కడ లాగే వున్నాయి విదేశస్థుల్ని మోసగించాలను కునేవాళ్ళు మోసగించేవాళ్ళు కూడా కొందరు కనిపించారు.

తాష్కెంట్‌లో మూడు రోజులు

మరునాడు మధ్యాహ్నం (12-10-64) రష్యా విమానంలో తాష్కంద్ బైలుదేరాం. కాబూలుకు తాష్కంద్‌కు మధ్య విమాన ప్రయాణం గంట యాభై నిముషాలు. మస్కోనుంచి నొవాస్తియా ఏజన్సీవారు మా కోసం పంపించిన బొరోవిక్"మమ్మల్ని విమానాశ్రయంలో కలుసుకొన్నారు. మమ్మల్నందరినీ నాలుగు చిన్నకార్లలో "హోటల్ తాష్కంద్"కు తీసుకువెళ్ళారు.అక్కడేమాకుమన ఏర్పాటు చేశారు. ఆరాత్రి తాష్కంద్‌లో పర్కను చూసినాడు "పర్కస్ ఎలీనా" అనే రష్యను పిక్చరును ఇక్కడమనలో చాలామంది చూచేవుంటారు అక్కడ మేం నిజమైన మనుషులను చూశాం. పర్కస్‌లో ఇంకువుల సంఖ్య చాలా స్వల్పం. అప్పుడప్పుడు గుర్రాలను, ఒంటెలను వాడినవాటిపై మనుషులు ఎన్నెన్ని రకాల పీట్సు చేయగలరో నిరూపించడానికే వాడారు. పదమూడవ తారీకున తాష్కంద్‌లోని ముఖ్యస్థలాలు చూడటానికి బైలుదేరాం, అక్కడ అంతా "ఉజ్బెక్" మాట్లాడుతారు. అక్కడక్కడా పర్షియన్ శబ్దాలువున్నా హిందీ, వుర్దూ వచ్చినవాళ్ళకు అభావ అర్థమవదు. ఐక్తియార్ అనేఅతనుమాతదుభాషిగావున్నాడు. అతనికి మాకు మధ్య మీడియం లాంగ్వేజి ఇంగ్లీషు. అక్కడివాళ్ల రూపురేఖలు మన లాగే వుంటాయి. ఆఫనిస్థాన్‌కంటే యిక్కడ చలి అధికమనిపించింది. తాష్కంద్ జనాభా పది లక్షలు. ఉజ్బెకిస్తానుకు ముఖ్యపట్టణం, కాలా పురాతన మయిన నగరం. ప్రస్తుతం నగరం యావత్తూ పునర్నిర్మాణంలో వుంది. మాతన పట్టణపుల్లో పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తున్నారు. పట్టణం చెదురుగా అక్కడక్కడా చిన్న చిన్న పూరిళ్ళు కూడా కనిపించాయి విశాలమైన రోడ్లు. పూట్‌పాత్స్ మీద తప్పితే రోడ్డు మీద నడిచే మనిషి మాకు కనిపించలేదు' అక్కడ భవనిర్మాణం ఎంతచురుకుగా, ఎంత తొందరగాజరుగుతూందో చెప్పడానికి మేము చూచిన ఒక సంగతి వ్రాస్తే సరిపోతుందనుకుంటాను. తాష్కంద్‌లో మేము మొత్తం మూడురోజులున్నాము, మేము మొదట వెళ్ళిన రోజున మా హోటలుకు ఎదురుగానే ఒక పెద్ద భవనం నిర్మాణంలోవుంది. దానికి వెయ్యి గదులుండవచ్చని నా అంచనా. మొదట మేము చూచినప్పుడు కేవలం గడ్డకుసులు మాత్రం అడ్డంగా, నిలువునా అయిదంతస్తుల ఎత్తున కనిపించాయి. నాలుగవనాడు మేము మాస్కో ప్రయాణమయ్యేప్పుడుదాన్తేనిర్మాణం పూర్తయిపోయి భవనానికి రంగులువేస్తున్నారు.

మరో ఉదాహరణ. పట్టణ మధ్యభాగంలో ఒక పెద్ద దిబ్బవుంది. సుమారు ఆ దిబ్బ మన మూడువేల సిండ్లమట్టి ఉంటుందనుకున్నాను మేం ఉదయం 9 గంటలకు పట్టణం చూడడానికి బయలుదేరినప్పుడు ఆ దిబ్బను రెండు బార్‌లోఅట్లు, లారీలకు మెత్తిపోయడం మొదలు పెట్టాయి.

తిరిగి మేము రెండు గంటలకు భోజనానికి వచ్చేటప్పుడు చూస్తే ఆ దిబ్బ మాయ రూపాలక్కడలేదు.

18-10-64 న మమ్మల్ని తాష్కంద్‌లోని అనేక విద్యాలయాలలో పాల్గొన్న వీధుల సమాధులు చూడడానికి తీసుకు వెళ్లారు. అక్కడ యీ సమాధులంతో పాటు క్రీస్తుపుట్టిన ఒక ఉజ్బెక్ మహాకవి శిలా విగ్రహం కూడా ఉంది. దాని మీద ఆయన రచించిన విప్లవ గీతం మొకటి చెక్కాడు. ఆ సమాధుల యెదుట పూల మొక్కలు కత్తిరించి లెనిన్ మహాకయుని తల తయారుచేశారు. చూడగానే లెనిన్ అని స్పష్టంగా తెలిసిపోతుంది.

ఇక్కడ నుంచి క్రాంతి చౌక్ చూడడానికి వెళ్ళాం. అది ఒక పెద్ద అందమైన పార్కు. అందులో సుమారు 70 సంవత్సరాల వృద్ధుడు ఒకరు మొక్కలు కత్తిరించుతున్నాడు. పెద్ద రంగస్థలాన్ని భారతదేశంలో నేనెక్కడా చూడలేదు. ఆ యా సన్నివేశాలకు తగినట్లు లైటింగూ సెట్సూ దుస్తులూనూ, నాటకం చక్కగా రక్తికట్టింది.

స్వేర్డ్‌లోవ్ కోల్‌ఖోజ్

ది 15-10-64 న తాష్కంద్‌కు 80 మైళ్ళ దూరంలోవున్న "స్వెర్డ్‌లోవ్ ఖోల్‌ఖోజ్ (స్వేర్డ్‌లోవ్ సమష్టి వ్యవసాయక్షేత్రం) చూడడానికి వెళ్ళాం. దాని అధ్యక్షుడు కొరియను, పేరుకి మ్.

ఈప్రదేశం 1940 సంవత్సరం యెడారి,162 కుటుంబాలతో దీంలో పని ప్రారంభించారు. ఇప్పుడది రెండువేల కుటుంబాలతో అలరారుతున్నది.

తరువాత 'సైంటిఫిక్ రీసెర్చ్‌ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇరిగేషన్' చూడడానికి వెళ్ళాం.

ఆ భవనం లోపలనే ఎత్తుమంగా 'కాలువలు తయారు చేసి నీరు నడుపుతున్నారు. లాకులు కూములు అన్నీ అందులోనే చిత్ర విచిత్రంగా ఉన్నాయి భవనం వెలువల రకరకాల మొక్కలు పెంచుతున్నారు. ఆ సాయంత్రం అయిదు గంటలకు విమానంలో సమర్కంద్ వెళ్ళాం. హోటల్ సమర్కంద్‌లో ఉన్నాం.

మరునాడు ది. 17-10-64 ఉదయం పట్టణం చూడడానికి బయలుదేరాం. సమర్కంద్ చాల పురాతనమైన పట్టణం. పూర్వపు పాదుషాలు కట్టించిన మసీదులు, భవనాలు. అనేక సమాధులు ఉన్నాయి ముందు ఉలుఘ్ బేగ్ వేధశాలచూచాం. తరువాత షాహిజిందా చూడడానికి వెళ్ళాం, షాహిజిందా మహమ్మదు వేలువిడచిన సోదరుడైన హుస్సేన్ యిబ్బు.

తరువాత 'సైంటిఫిక్ రీసెర్చ్‌ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇరిగేషన్' చూడడానికి వెళ్ళాం.

ఆ భవనం లోపలనే ఎత్తుమంగా 'కాలువలు తయారు చేసి నీరు నడుపుతున్నారు. లాకులు కూములు అన్నీ అందులోనే చిత్ర విచిత్రంగా ఉన్నాయి భవనం వెలువల రకరకాల మొక్కలు పెంచుతున్నారు. ఆ సాయంత్రం అయిదు గంటలకు విమానంలో సమర్కంద్ వెళ్ళాం. హోటల్ సమర్కంద్‌లో ఉన్నాం.

మరునాడు ది. 17-10-64 ఉదయం పట్టణం చూడడానికి బయలుదేరాం. సమర్కంద్ చాల పురాతనమైన పట్టణం. పూర్వపు పాదుషాలు కట్టించిన మసీదులు, భవనాలు. అనేక సమాధులు ఉన్నాయి ముందు ఉలుఘ్ బేగ్ వేధశాలచూచాం. తరువాత షాహిజిందా చూడడానికి వెళ్ళాం, షాహిజిందా మహమ్మదు వేలువిడచిన సోదరుడైన హుస్సేన్

సుంకర సత్యనారాయణ

రాచుతూవుంది. 1945 సంవత్సరం వరకు ధాన్యం మాత్రమే పండించారు ఇప్పుడు పత్తి అదొకరకమైనదార, ఈ నారతో ఒక రకమైన బట్ట తయారు చేస్తారు వరి, గోధుమ మొదలైన ధాన్యాలు పండించుతున్నారు. ఇప్పుడు సాగరోఉన్న భూమి నదమూడు వేల హెక్టార్లు. (హెక్టారనగా సుమారు 2½ యెకరాలు) ఈ భూమికి శిస్తు కట్టవలసిన పనిలేదు. ఈ క్షేత్రానికి లారీలు చిన్నకార్లు 80. ట్రాక్టర్లు నూరు ఉన్నాయి. పశువులు 2500. ఇందులోపాలిచ్చేవి యేడువందలు. 10000 గొర్రెలు, 5000 కోళ్ళు ఉన్నాయి, ఈ సంవత్సరం ధాన్యాలు కాక 16 టన్నుల ద్రాక్షపండ్లు, 34 టన్నుల యాపిల్సు, 394 టన్నుల మాంసమూ ఉత్పత్తి చేశారు. మొత్తం జనాభా నదకొండు వేలు. అందులో రైతులు 2500 లమంది. మిగతా వారు కూలీలు వీరిలో కొరియన్, ఉజ్బెక్, కజక్ లున్నారు, పిల్లాలుగు తెగల ప్రజలు నివసిస్తున్నారు. మొత్తం ఆదాయం లొమ్మిది, పది మిలియన్ల మధ్య ఉంది. అందులో పనిచేసే వాళ్ళ రైతుల ఆదాయం 18 వ దలు మొదలు 17 వందల రూబుల్సువరకు ఉంది. మొత్తం మీద తలసరి ఆదాయం వేయి రూబుల్సు. వీళ్ళకి కొరి వసవానికి ముప్పయి రూబుల్సు ఆదనంగా యిస్తారు ఆదాయంలో రెండుశాతం వృద్ధుల పోషణకు తీస్తారు. అందులో పనిచేసే వాళ్ళకు జబ్బుచేస్తే మూడుమాసములవరకు వాళ్ళకు పూర్తి వేతనం యిస్తారు. అప్పటికీ రోగి బాగుపడకపోతే తరువాత పింఛన్ యిస్తారు. ఈ క్షేత్రానికి అరు పాఠశాలలున్నాయి మేము చూచిన పాఠశాలలో పదిమూడువందలమంది పిల్లలున్నారు ఉపాధ్యాయులు యాభైనలుగురు, ఉపాధ్యాయుడి జీతం 140 రూబుల్సు. వీరిలో నూటికి అరవై శాతం స్త్రీలు - పిల్లలు ఆడుకోవడానికి దక్కని విశాలమైన ఆటస్థలాలున్నాయి. పిల్లలంతా బలిష్టంగా ముద్దులు మూట కడుతూ ఉన్నారు. ఆ పాఠశాలలో కొరియన్, ఇంగ్లీషు రష్యన్ భాషలు నేర్పుతున్నారు.

ఈ సమష్టి క్షేత్రానికి స్వంత ఆసుపత్రి కూడా వుంది. ఇందులో 70 మందాలున్నాయి. డాక్టర్లు ఆడుగురు. నర్సులు యిరువై ఆర్గురు. పెద్ద డాక్టర్లకు 150 రూబుల్సు యిస్తారు.

మిగతావాళ్ళకు 80 రూబుల్సు. నర్సులకు 75 మొదలు 85 రూబుల్సు వరకు యిస్తున్నారు. అధ్యక్షుడి జీతం సంస్థే భరిస్తుంది. అంతా సమష్టిగా చేసుకుంటున్నారు. పష్టీగా తింటున్నారు. హాయిగా వుంటున్నారు.

అరోజే సాయంత్రం నాలుగు గంటలకు మళ్ళీ తాష్కంద్ చేరాం. భారత్ ఉజ్బెక్ మిత్రమండలి ఆహ్వానం ఉంది. అప్పటికప్పుడే అక్కడకు వెళ్ళాం. అల్పాహారవిందు జరిగింది. వారా సంస్థ చేస్తున్న పనిని మాకు సవివరంగా చెప్పారు. తదుపరి లెనిన్ చూపించారు.

16-10-64 న మమ్మల్ని నూలుయంత్రాలు తయారుచేసేఫ్యాక్టరీకితీసుకువెళ్ళారు. ఆఫ్యాక్టరీకిమొదటి అంతరిక్ష యాత్రికుడైన యూరీ గగారిన్ పేరు పెట్టారు. దాని చీఫ్ ఇంజనీరు మమ్మల్ని ఫ్యాక్టరీ అంతా తిప్పి వివరంగా చూపించారు అందులోకూడా చాలమంది ఆడవాళ్ళు పనిచేస్తున్నారు. తయారైన వస్త్రపులకు మెరుగుపెట్టడం, ప్యాక్‌చేయడం మొదలైన పనులు చేస్తున్నారు. ఆ చీఫ్ యింజనీరు జీతం 260 రూబుల్సు అందులో పనిచేసే సర్వ సామాన్యులకి జీతం 90 రూబుల్సు.

తాష్కంద్ పాఠశాలలో రెండవ భాషగా హిందీ అధ్యయనం చేస్తున్న బాలబాలికలు

మేము సంతృప్తిగా తింటాం. ఒకరికి పెడతాం" అని ఆ పాట భావం. ఆ పాట వింటుంటే కష్టించి పని చెయ్యడంలో ఉన్న ఆనందాన్ని, ఆనందాన్ని అపిల్లలకు ఉగ్గుపాలతో రంగరించి పోస్తున్నారేమోనని పించింది.

అరోజే మమ్మల్ని ఒక చిన్న రైలుప్రేషకు తీసుకు వెళ్ళారు. అక్కడ మన మీటర్ గేజ్ రైలుబండిలాంటి నాలుగు బండ్లున్నాయి. ఆ బండ్లను ఆదివారంనాడు విద్యార్థులు నడుపుతూ వుంటారు. బాళ్ళే డ్రైవర్లు. మెకానికుల్లు, గార్డులు, స్టేషన్‌మాస్టర్లు, సర్వం వాళ్ళే.

మరునాడు తాష్కంద్‌కు 20 మైళ్ళదూరంలోని పార్కిశామిక కేంద్రానికి తీసుకు వెళ్ళారు. దాని పేరు టిర్‌చిక్. జనాభా 60 వేలు. అపట్టణం అత్యంత మనోహరంగా ఉంది. కార్మికుల పిల్లల కుదువుకునే పాఠశాల ఎంతో అందంగా వుంది. రైళ్లూ, విమానాలు, కార్లు మొదలైనవి వాళ్ళ అవసరాలు. విద్యుదివ్యక్తితో అవి నడుస్తుంటాయి. అవి పిల్లలకు విజ్ఞానాన్నే కాకుండా అందిస్తుంటాయి ఆ సాయంత్రానికి తాష్కంద్ చేరి నాటకం చూడడానికి వెళ్ళాం. ఉజ్బెక్‌భాషలో నాటకం ఆడాయి.

ముగ్గురు మిత్రులు ఒకరూములోఉంటారు వారిలో ఒకరు పైంటిస్టు. రెండవవారు కవి. మూడవ వ్యక్తి చిత్రకారుడు. ఆ సమీప వ్యవసాయక్షేత్రంలో పనిచేసేయువతిమీద యీ ముగ్గురికంద్లూ పడతాయి. ఒకరికి తెలియకుండా ఒకరు వెళ్ళి యీ ముగ్గురూ తమ్మ పెండ్లాడమని ఆమెను కోరుతారు. ఆమె వీళ్ల గొడవతో విసుగెత్తి పోతుంది. ఆ సమష్టి క్షేత్రానికి అధ్యక్షుడైన వ్యక్తి యిదంతా కనిపెడుతూ వుంటాడు. ఆయన యువతికి నచ్చచెప్పి తొందరపడవద్దంటాడు. సమష్టిక్షేత్రంలో చేరి నీవు పీఠ క్తివినిరూపించుకుంటేగాని ఆమె నిన్ను పెండ్లాడదని అధ్యక్షుడు ఆ ముగ్గురు మిత్రులకూపిదివిడిగానచ్చచెపుతాడు. ఆముగ్గురు మిత్రులూ కార్య రంగంలోకి దూకుతాడు ఆ యువతికి ముగ్గురు చెల్లెల్లు వుంటారు, క్రమంగా యీ ముగ్గురు మిత్రులు ఆ యువతి చెల్లెళ్ళ ముగ్గుర్నీ పెండ్లి చేసుకుంటారు. ఆ యువతి అప్పుడే కాలేజీనుంచి వచ్చిన యువకుణ్ణి ప్రేమించి పెండ్లి చేసుకుంటుంది. హాస్యరస ప్రధానమైన ఆ నాటకం ద్వారా వినోదంతోపాటు విజ్ఞానాన్ని అందించారు. పనీ పాటా లేని ముగ్గురు యువకుల్ని కార్య రంగంలోకి తమాషాగా దూకి చాచు.

రంగస్థలం బహువిశాలంగా వుంది. అంత వాటికి యిరువైపులా బారులు తీరి రకరకాల చెట్లూను. ఈ మార్గాలలో తప్ప రోడ్డుమీదుగా నడిచే మనుషుల్నిగాని,నడవాలని ప్రయత్నించే మనుషుల్నిగాని మేము చూడలేదు. నాలుగు బజార్లూ కలసి కూడలిలో జనం రాకపోకలకు రోడ్డు క్రిందుగా దారులున్నాయి.

మాస్కో విశ్వవిద్యాలయం ఎదుటగా బస్సు ఆపించి మేమంతా క్రిందికి దిగాం. ఆభవనం చూడడానికి యీ రెండు కన్నులూ చాలవేమో! అనిపించింది. దానిపైన వెలుగుతున్న విద్యుద్దీపాలు ఆకాశాన మిణుకు మిణుకుమని మెరుస్తున్న చుక్కల్లా కనుపించాయి. అందులో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్య యాభై వేలు.

అంతరిక్ష యాత్రికులకు సన్మానం

మరునాడు మమ్మల్ని ఆహ్వానించిన నొవాస్తి ప్రెస్ యేజన్సీకి వెళ్లాం. సరిగ్గా అదే సమయానికి అంతరిక్షయాత్ర చేసివచ్చిన ముగ్గురూ (డాక్టరు, కాప్టెన్ పైలెటు) మాస్కో చేరుతున్నారు. వారికి విమానాశ్రయంలో యిచ్చిన సన్మానాన్ని మేమిక్కడ టెలివిజన్‌లో చూచాం. వారు అక్కడనుంచి రెడ్‌స్క్వేర్‌కు బయలుదేరారు. అక్కడ వారికి గొప్ప సన్మానం జరుగనుంది. మేమూ యిక్కడనుంచి రెడ్‌స్క్వేర్‌కు బయలు దేరాము. అక్కడికివెళ్ళి చూస్తే జనం యిసుకపేస్తే రాలేటట్టులేదు. అక్కడికి దయాను అరమైలు దూరంలోవుంది. దాని సమీపానికి వెళ్ళడం అసంభవ మని పించింది. కాని ముందు కిక్కంకో, బొరోవిక్కుల దారితీస్తున్నారు. కిక్కంకో చేతిలో ఒక కార్డువుంది. అకార్డు చూపగానే అధికార్లు జనం కూడా, 'దస్విదానియా' (దయచేయండి) అంటూ దారియిచ్చారు వేదికకు యిరువైపు గజాల దూరంలో నున్నటి పరిశోపలాపు దారం కట్టివుంది. అక్కడ మేము ఆగిపోయాం. అదే మా స్థానం.

క్రెమిన్ భవనానికి యెదురుగా లెనిన్ సమాధి ముందు వేదిక నిర్మించారు. ఆ వేదిక మీద నాయకులు నిలబడి ఉన్నారు.

వారు మాట్లాడుతున్నదేమిటో మాకు అర్థం కాలేదుగాని జనం మధ్య మధ్య విపరీతంగా దప్పట్లు కొడుతూ వినాదాలిస్తున్నారు. పని సమాప్తమైన తరువాత మేము యెదురుగా వున్న హోటల్‌కు వెళ్ళాం, జనం అలాగే నిలబడి యున్నారు. అరమైలు దూరం వరకు నిలబడియున్న యీ జనం తాము పనిగట్టుకుని చూడవచ్చిన నాయకుల్ని చూడకుండా వెళ్ళిపోవలసిందేనా అన్నారు మాలో యెవరో, అలాగే కనిపించకూడా వుందన్నారు, ఇంకొకరు. ఇంతలో జనం లుబుతీదారి యేదెనిమిది రైన్లుగా తయారై ముందుకు సాగాడు. వేదిక ముందుగా కట్టుదిటంగా మిల్టరీలా నడచి వెళ్ళి నాయకులకు తమ వందనాలందించి వారి వందనాలు స్వీకరించి యింట్లకు వెళ్ళిపోయారు. జనం అంతా వెళ్ళిపోయే సరికి సుమారు గంటన్నర పట్టింది. అంత వరకు నాయకులు అలాగే దయానుమీద నిలబడి ఉన్నారు.

20-10-64 న నొవాస్తికి వెళ్ళి బుర్జోవ్‌గారిని కలుసుకున్నాం. అల్పాహారవిందు జరిగింది. తరువాతఎర్రబిలన్ చూడడానికి వెళ్లాం.

అది ఒక మహాసముద్రంలావుంది. సాంతం చూడాలని అంటే మేమక్కడున్న రెండు వారాలూ చాలవు. దాని ఆవరణలోనే వస్తూలు లేని మనదేశంలో నేనెక్కడా చూడని ఒక విధమైన రైలువుంది. అంతా దారిలో యెక్కి ఆవరణ చుట్టివద్దాం. ఒకరోజు అంతరిక్షంలో విహరించే స్పుత్నిక్ తదితర యంత్రాల రాగాలున్న భవనం కనిపించింది, రైలుదిగి అదంతా సాకల్యంగా చూచాం. అప్పటికే గంటన్నర కాలం పట్టింది. అక్కడనుంచి క్రెమ్లిన్ భవనానికివెళ్లి అందులో మ్యూజియం చూచాం. మరునాడు చిత్రశాల (అర్టు గ్యాలరీ) చూచి లెనిన్ సమాధిదర్శనకు వెళ్ళాం, ఆ మహానీయుని చూడడానికి వచ్చిన జనం రెండువరుసలుగా నిలబడి వున్నారు. ఆ క్యూ సుమారు ఫర్లాంగు పొడుగు వుంటుంది, విదేశీయులం గనుక మమ్మల్ని ఆ క్యూ తప్పించి కొంత దూరం ముందుకు తీసుకుపోయి అక్కడ క్యూలో కలిపివేశారు.

సమాధి పైకి దిన్నదిగా కనిపించుతుందిగాని

(మిగతా 6 వ పేజీలో)



తాష్కంద్‌లోని ఒక మ్యూజియం

కథానిక

వీణా విలాపం!

బొల్లిముంత నాగేశ్వరరావు

వీణ విలపించింది!
తెగింది తీగ!!
క్రొత్తతీగ వచ్చింది!
అయినా అన్నీ అవస్వరాల్లా వినిపించాయి!
కాంత చనిపోయింది!
అతనిహృదయం వెయ్యి వ్రక్కలయ్యింది!
తన కాంత! బ్రతుకుబాటకు కాంతిలాంటిది, కాదుచీకటికి కాంతిలాంటిది! తనను పీడించి! విధి తనకు అమంగళం పాడింది. అదృష్టం అవహేళన చేసింది తనను!!

కాంత పోతూ అశాంతిని విడచివెళ్ళింది! పసివాడు పట్టకున్నా వయసున ఏంచింది! వాడి రక్షణ తనకెలా సాధ్యం! తన యింటి నుండి అపీసుకు అడుమలుపులు తిరగాలి! అందుకే ఉదయం ఎనిమిదిన్నరకు బయలు దేరాలి! బ్రతుకుబాటలో మలుపులకు వ్రతి నిందాలని!

ఆపీసులో అరవ బాకిరి! ఎర్రపేపరులోని పైల్సు పెక్కిరించేవి. అయినా తాను చేయగలిగింది మాత్రం మేమంది! కాలే కడుపుకు మండే గంజి! అతుకుల బ్రతుక్కి గతుకుల ఉద్యోగం!

నిన్న పుట్టిన పసివాడి దగ్గర నుండి రేపు చావబోయే తాతయ్యవరకూ గోలపెట్టారు.

"దూరపు చుట్టరికమే అయినా అత్మీయత దగ్గరది మరలా మరలా దొరకదు వెదుక్కుంటే! అలస్యంవద్దు" అన్నారు! అందుకే 'కరుణ' తన జీవితంలో అడుగు పెట్టింది! రమణ విట్టూర్చాడు!

'కాంత' లేని 'కరుణ!!
వెలితిగా ఉంది జీవితం!

కాంత ఉన్నపుడు ప్రపంచమంతటా కరుణా మయంగా ఉండేది! కరుణ ఉన్నా ప్రస్తుతం ప్రపంచంలో కాంతే కనిపించడం లేదు! ప్రతి అణువులోను అలజడి భయకంపనం జీవితం!

మనసుతోపాటు శరీరంకూడా నొప్పివుట్టేది. ఆపీసునుండి ఇంటికి వచ్చేసరికి! 'కరుణ' హాస్టల్లో కరుణఉన్నా తన బాధకు తరుణోపాయం కలుగలేదు. అమృతాంజనం కంపెనివారికి బదుసార్లు ముదుపు చెల్లించాడు అయినా మనోపదంనుండి బాధ విమారణకాలేదు. బాధకు ప్రతిబింబమయిన శాంతదూరం వీడలేదు.

కరుణలో కరుణలేదు!
వినిగి వేసారాడతను!
జానొకటి తలదాయు.....

కాంతకు కొడుకు పుట్టాడు! తన బ్రతుకు నిత్యమంగళానికి నిలయం అనుకున్నాడు! తాను నాన్న అయ్యాక ..... కాంత అమ్మ అయ్యింది! 'నాన్న' 'అమ్మ' అనే పదాలు తన యింటిలో వినిపిస్తాయిసుదూరంలోనే! ఆపీసులో పడిన అగచాట్లకు ఆపదాలు అమృతంవుదువులు!

కాని యిప్పటి స్థితిలేదు! అమృతంలో హాలాహలం అనుకున్నాడు రమణ!

రెండో పెళ్ళి!
పడుచు పెళ్లాం కావురం!
పిల్లవాడికి తల్లి లేదు.
నవతితల్లి పోషణ!!
ఏ కాలానికి ఏమౌతుందో!
ఎన్ని పర్వణలు! ఎన్ని రాద్ధాంతాలు!!

రమణ విచారించేవాడు! విధి తన మీద ఎండుకిలా వక్రగీత గీచింది, తన జీవితాధ్యాయంలో ఇన్ని కొట్టివేతలు ఉండాలా! కన్నీరు కార్చే బాధతను!

ఎక్కడఉందో కాంత!
దేవునికి ఏమని ఫిర్యాదుఇస్తుందో కాంత!
కాలగర్భంలో కలిసిపోయిన కాంత!
ఆమె దాపున నేనే కారణం!

పిల్లలను కనేశారం పూర్తిగా ఆడవారికే ఎందుకు చేయాలి! సగభాగం మగవానికి ఇస్తే న్యాయం చేకూరుతుంది! అయినా అది తన తప్పేనా!

అరోదనల చక్రాలు విపరీతంగా తిరిగేవి తన మనోపథంలో.

కాలచక్రం తిరిగే రోదు క్రమేణా నడుస్తుంది! అరోదనలు ఉన్న మనసు అంతే అవుతుంది!

రమణ మనసు బరువెక్కింది!

ఆ దినం ఆపీసు నుండి ఇంటికి వచ్చాడు.

"పిడవుకు రావెదవా!" కరుణ మాటలు కఠినంగా వినిపించాయి! పసివాడ్ని 'పెదవ' అనాల్సిన అవసరం ఏముంది! తన నిద్దరై తే ఏమంటుంది తల్లి!

"పిడవుకు బాబూ!"అంటుంది! తోలపాడుతుంది!

నిద్ర పుచ్చుతుంది!

ప్రేమగా లాలిస్తుంది. పరలోకంలో ఉన్న కాంత హృదయం ఈ మాటను వింటే ఎంత కలత చెందుతుంది! ఏమని వాపోతుంది!

"నా బాబుకు సరి అయిన పోషణ లేదు. నా బాబును నేనే తీసుకు వెళ్ళాలంటుందేమో"

గతుక్కు మన్నాడు రమణ!

"ఛ . అలా ఎందుకు జరుగుతుంది!"

మనసు సరిచేసుకున్నాడు రమణ!

కరుణలో ఎ దుకుండాలి అంత కఠినత్వం మోడు బారిన తమ బ్రతుకులు వసంతానికి చిగురిస్తాయను కున్నాడు! ఆ వసంతంలోని కోయిల కంఠం మాదుర్యానికి తన బాబు బానుహాయిగా మై మరచ వచ్చునని పదే పదే కలవరించాడు!

వచ్చింది. వసంతం కాదు!
పాడేది కోయిలకాదు!
పక్కన నవ్వాయి గతంలోని ఆలోచనలు! దిక్కుండా తెలియలేదు రమణకు!
కాలబాహినిలో కాలుజారింది!
బయటకు లాగేది దేవుడే! అంతదాకా అనుభవించాలి మరి! ఆవేశాలు అనర్థకాలకే మూలం!

"తన కాంతే బ్రతికిఉంటే..." వెన్నెల యొక్క తెల్లదనం విషమరచి కలిపించేది! చీకటిలోని దీపం కాంతిపుంజాలు వెదజల్లేవి!

వెన్నెల వల్లగాఉంది! దీపం చీకటిని చెద జల్లుతుంది. చీకటి క్రమ్మినకళ్ళు! రమణకు ఏదీ సరిగా కనిపించటం లేదు!

అలాగే కాలం ముందుకు నడుస్తూవుంది!

* * *

బంగారపు దీపం వెలిగించటానికి నిద్దరై వెదుకుతుంది రాత్రి! తూర్పున ఎర్రగా ఉంది, నక్షత్రాలు గత జీవితాన్ని నెమరువేసుకుంటూ కడసారి చూపును అందిస్తున్నాయి! వినిపించే ప్రతిధ్వనిలోను అవస్వరమే తోస్తుంది రమణకు! అయినా రమణ ముందుకు నడుస్తున్నాడు!

అక్కడికి వెళ్ళాలంటే రమణ అరమైలుకు పైగా నడవాలి! రాత్రి తిండినలేదు. కాళ్ళు తేలిపోతున్నాయి. చిక్కని చీకటి వలదనాపుతుంది. మెల్లగా దర్యాప్తునత్రికి చేరాడు.

ఆసుపత్రి పరివారం రోజూ మాగింటే తంతుకు ప్రారంభోత్సవం చేస్తున్నారు. వాళ్ళు నెప్పిపుట్టటంచేత రమణ కొయ్యబల్లమీద చతికిల బడ్డాడు. కాస్సేపటికి సూర్యుడు తన ప్రపంచంలోకి తొంగిచూశాడు.

తమ ఒడుదుడుకుల బ్రతుకుల్ని గురించి ఫిర్యాదు యిచ్చుకోవటానికి జనం విపరీతంగా వస్తున్నారు.

రమణ చల్లగా అడుగులు వేసుకుంటూ ముందుకు నడిచాడు. అదొక పెద్ద గది! మనస్యుల మూలుగులు వినిపిస్తున్నాయి. ఆ గదిలో నాట్యం చేసే మృత్యువుకు ఆ మూలుగులు లయతోకూడినతాళంమాదిరిగా ఉన్నాయి! డాక్టర్లు-నర్సులు తమవద్ద ఉన్న ఆయుధాలతో మృత్యువును పారద్రోలాలని ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. జయాపజయాలు రెండు పక్షాలందూ పనిచేస్తున్నాయి!

రమణ మరికాస్త ముందుకు నడిచాడు! గది తలుపులు తెరిచేవున్నాయి!

'కరుణ' నిశ్శబ్దంగా పడిఉంది! ప్రక్కనే ఆమె తల్లి తల ఒక చేతితో పట్టుకొని శూన్యంలోకి చూస్తూవుంది! రమణరాక తెలిసి ఆమె గబాలున లేచింది!

"కరుణ! కరుణ! కరుణ!!

కరుణ విట్టూర్చాడు!

'గాంత' లేని 'కరుణ!!
వెలితిగా ఉంది జీవితం!

కాంత ఉన్నపుడు ప్రపంచమంతటా కరుణా మయంగా ఉండేది! కరుణ ఉన్నా ప్రస్తుతం ప్రపంచంలో కాంతే కనిపించడం లేదు! ప్రతి అణువులోను అలజడి భయకంపనం జీవితం!

మనసుతోపాటు శరీరంకూడా నొప్పివుట్టేది. ఆపీసునుండి ఇంటికి వచ్చేసరికి! 'కరుణ' హాస్టల్లో కరుణఉన్నా తన బాధకు తరుణోపాయం కలుగలేదు. అమృతాంజనం కంపెనివారికి బదుసార్లు ముదుపు చెల్లించాడు అయినా మనోపదంనుండి బాధ విమారణకాలేదు. బాధకు ప్రతిబింబమయిన శాంతదూరం వీడలేదు.

కరుణలో కరుణలేదు!
వినిగి వేసారాడతను!
జానొకటి తలదాయు.....

కాంతకు కొడుకు పుట్టాడు! తన బ్రతుకు నిత్యమంగళానికి నిలయం అనుకున్నాడు! తాను నాన్న అయ్యాక ..... కాంత అమ్మ అయ్యింది! 'నాన్న' 'అమ్మ' అనే పదాలు తన యింటిలో వినిపిస్తాయిసుదూరంలోనే! ఆపీసులో పడిన అగచాట్లకు ఆపదాలు అమృతంవుదువులు!

కాని యిప్పటి స్థితిలేదు! అమృతంలో హాలాహలం అనుకున్నాడు రమ

శుభోదయవారి "వారసత్వం"లో అంజలీదేవి, రామారావు

వారసత్వం

ఆస్తులు కథలో "ఖగి" అంతగాలేకుండా, శేషం కథన కౌశల్యంలోనూ, దర్శకత్వంలోనూ "ఖగి" వుంటున్నప్పుడు. ఆ పరిస్థితుల్లో అప్పటికదే బాగు. కాని ఈ రెండూ సమానంగా వున్న సందర్భంలో ప్రేక్షకులకు సంతృప్తినిస్తుంది. కథకుడు లక్షించినదాన్ని దర్శకుడు, ప్రేక్షకులకు చక్కగా అందింపజాన్నిబట్టి కథకుని రచనాశక్తి, కథనకారిగా దర్శకుని ప్రజ్ఞాశక్తి ఉభయం వెల్లడవుతుంది.

శుభోదయవారి "వారసత్వం"లో అలా ఈ రెండు శక్తులూ కలిశాయి. దర్శకుడుగా శ్రీ చాణక్య ప్రతిభకి చిత్రం మరొక ఉదాహరణ. కాగా, రచయితగా శ్రీ బరంపురం కొల్లాడిగారు, అటుకథ. ఇటు సంభాషణల రచనలలో కనుబరచిన ప్రతిభ స్పష్టమయింది. ఒక్కొక్కప్పుడు హుటిగానూ, మరొకప్పుడు వ్యంగ్యాత్మకంగా వున్న అతని సంభాషణలను బట్టి, కథ తీసినబట్టి సమాజంలో జరుగుతున్న అక్రమాలపట్ల, అధమ దర్యరసపట్ల అతనికిగల కినుక ద్యోతకమౌతూనే వుంటుంది. ఎవరిలో ఎలాంటి శక్తి నిక్షిప్తమై యుంటుందో అవకాశం తిరిగినప్పుడుగాని బయటకు రాదుగదా?

సంపద మనిషిలోని సౌజన్య సంపదను క్రమంగా ఎలా నాశనం చేస్తుందో కథకుడు శక్తివంతంగా తెలుపుతాడు "ఏదో యింత తినే యింటికీ, సుఖపడే యింటికి పిల్లనిద్దాం" అనే ఆదుర్దాలో, పమోంతర్యాన్ని దాటవేయడంతో మొదలై, "అంతటికీ తానే అధికారి" కావాలనేందుకు మనుషులు తయారౌతారు. ఆ ప్రయత్నంలో తనకంటే పటిష్టులైనవారి వల్ల విఫలమైనప్పుడుతప్ప" తెలుసుకొంటాడు."

మరికొందరు పదవికొరకు ఎన్నికల్ల రాగాలకై నాతయారు. విద్య, రూపం కలిగిన భార్య కంటే కట్నంక్రింది మోటర్ సైకిల్‌నుబట్టా అలాంటిహోదాలనే ముఖ్యమనుకొని "న్యాయస్థులు" కొందరు!

నిష్కారణంగా నిందింపకు గురిఅయ్యేవారు మరి కొందరు! ఇలా సమాజంలోని పాత్రలు, పటనలే. ఈ కథలోని పాత్రలు, పటనలు.

సైకిల్‌రిపేరు షాప్ చిట్టిబాబు (డా॥ కవ రామకృష్ణయ్య)కు రమ (రామారావు) స్వరాజ్యం (బాలసరస్వతి) విడలు. అతని మేనకోడలు సీత (గిరిజ)ను కూడ పెంచి పెద్దదాన్ని చేశాడు. ఏ ఆధారమూ లేని సీతను రక్షించి పెండ్లిచేయాలని చిట్టిబాబు తలంపు; తన చెల్లెలితోపాటు సీతకూడ మరొక చెల్లెలు గానే తాను చూస్తున్నందున అమెను పెంచి చేసుకోలేనన్నందుకు దమ్మిడీఆదాయం లేకుండా, ఇలా తన సంకల్పాన్ని ఎదరించినందుకు చిట్టిబాబు తనకొడుకును యింటనుంచి వెళ్ళగొట్టాడు.

ఆస్తికొరకు కన్నుపేసి వుంచిన రౌడీ నరసింహం (రాజనాల) జమీందారువల్లభరాయుడు (నారాయణస్వామి) ని హత్యచేసేందుకు జరిపించినపేర్పాట్లను రమ, త్రోవలో భగ్నంచేస్తాడు. పట్నంలో స్నేహితుడు గిరి (పేకేటి) పెండ్లికి హాజరైనాడు మోటార్ సైకిల్ తెచ్చిందే స్వేగాని తాకిక్షణనని భీష్మించిన ఆ పెండ్లికొడుకు తోటి పెండ్లిని నిరాకరించిన కాంత (అంజలీదేవి)ని అతడు మనసులో మెచ్చుకొంటాడు.

కాంత, కంట్రాక్టర్ వెంకట్రావు (గుమ్మడి)కి మొదటి భార్య కూతురు. చదువూ, చక్కదనమూ కల్గిన అసిల్లపై వెంకట్రావు రెండో భార్య (నిర్మల) తమ్ముడు రౌడీ నరసింహం కన్నువేసి, ఎత్తులువేస్తూ, అక్కద్వారా కూడా పోరుపాగిస్తున్నారు.

ఇట్లా ఈపోరూ, బహిరంగంగా పెండ్లి పీటలమీదనుండి ఆ పెండ్లి నిరాకరించి తనకు "బిన్నతనం" కలించిందన్న కోపమూ కలిగిన తండ్రివల్ల కాంత చీవాట్లు తినింది. మనసు రాయి చేసుకొన్న కాంతను "తప్పుదారి" నుండి రమ కాపాడాడు. అప్పటినుండి ఇద్దరిమధ్య అనురాగం మొదలయింది ఇందుకు వెంకట్రావుదగ్గరే అతనికి దొరికిన ఉద్యోగం ఉపయోగపడింది.

వారసులు ఎవ్వరూ లేరని తమయిలుతున్న జమీందారు, దత్తతకు సిద్ధమౌతున్నా, 'సంతానయోగం" వుందని పెద్దిలింగేశ్వరయ్య (వంగర) వుదాహరించి ఒప్పించాడు. చిట్టిబాబు జమీందారుకు తన కూతురును యివ్వాలని ఉబలాటపడుతున్న జమీందారు సీతను కోరినందున "అదీ పరవాలేదులే ఎన్నట్లు పెండ్లిచేసేశాడు

సీత కొడుకును కన్నదన్నమాటను విన్న ఆనందంలో జమీందారు తనిపోయాడు సైకిల్‌షాప్‌ను అవతలపారేసి వంపడపై అధికారిగాకూర్చున్నాడు చిట్టిబాబు.

ఒక ఎద్దుగడగా వంపడపై చిట్టిబాబును కూర్చోబెట్టిన నరసింహం త్వరలో విజృంభిస్తాడు. పిల్లవాణ్ణి దంపెయ్యాలన్న ప్లానుకు వీలుగా, నష్టజాతకుడని తల్లినుండి పిల్లవాణ్ని వేరు చేయించాడు. చిట్టిబాబు తర్కలు చూపించి, తండ్రికొడుకులిద్దరూ ఏకమై దబ్బు కాజేస్తున్నారని నిందమోపి, చిట్టిబాబుకు ఉద్వాసన పలికించి. పీతవల తాను అస్తిపైఅధికారం పంపాదించాడు నరసింహం. కాంత కొరకు అస్తిపీ, అధికారాన్నీ వినియోగించదనారంభించాడు.

పిల్లవాణ్ణి దంపించేందుకు నరసింహం కౌడీలు సహకరించాడు, కాని పని జరగలేదు, పిల్లవాడు రమచేతుల్లో వద్దాడు.

"ఈ పిల్లవాడెవరు? వాణిపై రఘుకు ఇంత మమకార మేమిటి? ఇంతకీ పిల్లవాడు రఘుకు ఏమికావాలి?" ఈ ప్రశ్నలే రమా, కాంతలమధ్య అపోహలకు కారణమయ్యాయి.

అపోహపడిన కాంతకు కూడ నరసింహం పిల్లవాడిపై కత్తి గట్టిన సంగతిని చూడాయగా గమనించింది.

అతనికు అన్నీ బయటపడ్డాయి. పీత అను మాటాలు అంత మయ్యాయి. నరసింహాన్ని

నిర్మాణం: శుభోదయ
నిర్మాతలు: కాస్త్రి, ఎం. రంగారావు
కథనకారి, దర్శకుడు: శ్రీ చాణక్య
కథ, మాటలు, బరంపురం కొల్లాడి
పాటలు: ఆరుద్ర, చిరంజీవి
సంగీతం: పుంటపాల
ఛాయ: ఎస్. ఎస్. వర్మ
కళ: అన్నయ్యస్వామి
నృత్యం: పసుమర్తి జోస్రా
నేపథ్యగానం: పుంటపాల, పి. సుశీల, పి. లీల, రాణి.
విడుదల: శ్రీకృష్ణా పిక్చర్స్.
నటీనటులు: ఎన్. టి. రామారావు, అంజలీదేవి, గుమ్మడి, రాజనాల, రేలంగి, నారాయణస్వామి, డా॥ కవ రామకృష్ణయ్య, పేకేటి శివరం, వై. వి. రాజు, గిరిజ, బాలసరస్వతి, నిర్మల, హేమలత, రాధాకుమారి, రామలింగయ్య, రాజబాబు, వంగర, జ్యోతి మొదలగువారు.

పోలీసులు పట్టుకున్నారు. కాంతా, రమ వివాహంతో "శుభం"

మంటపాల సంగీత దర్శకత్వం బాగుంది. ముఖ్యంగా పే పథ్య సంగీతం కొన్ని చోట్ల మరీ బాగుంది. 7 వున్న పాటల్లోనూ "పేరైనా అడుగలేదు" (సుశీల) "ప్రేమనీ మనో హరీ" (పుంటపాల, సుశీల) "చిలిపి కృష్ణునితోటి చేసేవు పోటి, ఆస్వామితో నీవు అన్నింట పాటా" "(పుంటపాల, లీల) "నీమీద మన పాటా" (పుంటపాల, సుశీల) "నీమీద మన పాటా" (పుంటపాల, సుశీల) "నీమీద మన పాటా" (పుంటపాల, సుశ